జూన్ 29, 2017

**శ్రీమద్ రాజ్ చంద్ర 150 వ జన్మదిన వార్షికోత్సవ స్మారక సందర్భంగా ₹ 10 నాణేల జారీ**

భారతీయ రిజర్వ్ బ్యాంక్ త్వరలో భారత ప్రభుత్వ ముద్రణలోని పైన పేర్కొన్న నాణేమును చెలామణిలోకి తీసుకురానున్నది. మాన్యులైన భారత ప్రధాన మంత్రి గారిచే ఈ నాణెము విడుదల చేయబడింది.

ఆర్థిక మంత్రిత్వశాఖ, ఆర్థిక వ్యవహారాల విభాగం, న్యూఢిల్లీ, జూన్ 23, 2017వ తారీఖున జారీ చేసిన భారత రాజపత్రం – విశేష – భాగం II, సెక్షన్ 3, సబ్-సెక్షన్ (i), G.S.R.641(E) {The Gazette of India – Extraordinary – Part II – Section 3 – Sub-section (i) – G.S.R.641 (E) లో ప్రకటించిన (నోటిఫై) ఈ నాణెం నమూనా (డిజైన్) వివరాలు ఈ క్రింది విధంగా ఉంటాయి:

**ముందువైపు**:

ఈ నాణెం ముందు వైపు అశోక స్తంభం లోని సింహ బురుజు (capitol) మధ్యలో ముద్రించబడి ఉంటుంది. దీనిక్రింద **"सत्यमेव जयते"** (సత్యమేవ జయతే) అని వ్యాఖ్య లిఖించబడి ఉంటుంది. ఎడమ పరిధిలో **"भारत" (భారత్)** అన్న పదం దేవనాగరి లిపిలో, కుడి పరిధిలో "INDIA" (ఇండియా) అన్న పదం ఇంగ్లీషులో, ముద్రించబడి ఉంటాయి. సింహ బురుజు (capitol) క్రింద రూపాయి చిహ్నం "₹" మరియు నాణెం విలువ "10" అంతర్జాతీయ సంఖ్యలలో కలిగి ఉంటుంది.

**వెనుకవైపు**

నాణెం మధ్యలో శ్రీమద్ రాజ్ చంద్ర యొక్క చిత్రం ముద్రించబడి ఉంటుంది. నాణెం పై పరిధి ఎడమవైపున **"श्रीमद राजचंद्र"** అన్న పదం మరియు క్రింది పరిధి ఎడమవైపున **"150 वी जयंती"** అని దేవనాగరి లిపిలో ముద్రించబడి ఉంటుంది. నాణెం పై పరిధి కుడివైపున

**“SHRIMAD RAJCHANDRA”** అని, క్రింది పరిధి కుడివైపున **“150th Birth Anniversary”** అని లిఖించబడి ఉంటుంది. సంవత్సరం “1867” మరియు “1901” అని అంతర్జాతీయ సంఖ్యలలో, శ్రీమద్ రాజ్ చంద్ర యొక్క చిత్రం ఎడమ మరియు కుడి వైపున లిఖించబడి ఉంటుంది.

ఈ నాణెం ‘కాయినేజ్ యాక్ట్ 2011’ (The coinage Act 2011) ప్రకారం, చట్టబద్ధంగా చెలామణీ అవుతుంది. ఈ విలువ (డినామినేషన్) గల ఇప్పుడున్నటువంటి నాణేలు కూడా చట్టబద్ధంగా చెలామణిలో కొనసాగుతాయి.

**ప్రెస్ రిలీజ్: 2016-2017/3517**

**అజిత్ ప్రసాద్**

**అసిస్టెంట్ అడ్వైజర్**